01ATP03F_01ATP03F.qxd 03-12-2023 PM 11:05 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 04 డిశంబర్ 2023 | పేజీలు : 04


## రెండు నెలలుగా మూతబడిన

# ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి..!

**-రోడ్డు ప్రమాదంలో గాయపడి సెప్టెంబర్ 25న వైద్యాధికారి మృతి**

**-నాటి నుండి ఇంచార్జ్ వైద్యాధికారిని సైతం నియమించని ఆయుష్ శాఖ**

**-ఆయుర్వేద వైద్యానికి దూరమవుతున్న ఉరవకొండ ప్రాంత ప్రజలు**



**ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ఉరవకొండ ఆయుర్వేదిక్ ఆసుపత్రి రెండు నెలల నుండి మూతబడిపోయింది. ఆసుపత్రికి సీనియర్ వైద్యాధికారిగా సేవలందిస్తూ వచ్చిన డాక్టర్ ఎస్.యండి.షఫీ సెప్టెంబర్ 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ 25న మృతి చెందారు. ఆయన మరణించి దాదాపు 70 రోజులు కావస్తుండగా ఆయుష్ శాఖ ఇప్పటి వరకు ఆయన స్థానంలో మరొకరిని నియమించకపోవడంతో ఆసుపత్రి మూతబడిపోయింది. 2020 అక్టోబర్ 8న బ్రహ్మంగారి మఠం (కందిమల్లాయపల్లె) ఆసుపత్రి నుండి పదోన్నతిపై ఉరవకొండ ఆయుర్వేద ఆసుపత్రికి సీనియర్ వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్.యండి.షఫీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విశిష్ట సేవలందించి ప్రజలకు ఆయుర్వేద వైద్యంపై నమ్మకాన్ని పెంచారు. దీంతో ఆసుపత్రికి అప్రతిహతంగా ఓపీ పెరుగుతూ వచ్చింది. అయితే రోడ్డు ప్రమాదం మంచి వైద్యున్ని ప్రజలకు దూరం చేయగా నేడు ఆయుష్‌శాఖ నిర్లక్ష్యం కారణంగా ఉరవకొండ ప్రాంత ప్రజలకు ఆయుర్వేద వైద్యం అందని ద్రాక్షగా మారుతోంది. ఆయుర్వేద ఆసుపత్రికి సీనియర్ వైద్యాధికారితోపాటు ఏఎన్ఎం, నర్సింగ్ ఆర్డర్లీ, పీటీఎస్ స్వీపర్ (స్కావెంజర్) పోస్టులు భర్తీకు నోచుకోకపోగా గత ఏడాది మార్చిలో ఎంఎన్ఓగా పనిచేస్తున్న సోమును సంతెబిదనూరుకు, ఈ ఏడాది జూన్ నెలాఖరులో కాంపౌండర్‌గా పనిచేస్తున్న మహేష్‌ను గుమ్మగుట్టకు బదిలీ చేయడంతో నాటి నుండి రోడ్డు ప్రమాదంలో చనిపోయేంతవరకు వైద్యాధికారి ఎస్.యండి.షఫీ అన్నీ తానై వ్యవహరిస్తూ వచ్చారు. అయితే ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయుష్‌శాఖ ఆయన స్థానంలో మరొక వైద్యాధికారిని నియమించకపోగా, కనీసం వారానికి రెండు మూడు రోజులు ఇక్కడ వైద్య సేవలు అందించేలా ఇతర ఆసుపత్రుల నుండి వైద్యున్ని నియమించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉరవకొండ ఆయుర్వేద ఆసుపత్రిని ఆయుష్‌శాఖ మూసివేయాలని అనుకుంటుందేమోనని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆయుష్‌శాఖ వైద్యాధికారితోపాటు సిబ్బందిని నియమిస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

# ఎటు చూసినా

# తెలంగాణ ఎన్నికల ఫలితాలపై చర్చ

**- టిడిపిలో సంతోషం.. వైసీపీలో భిన్నాభిప్రాయాలు.. జనసేనలో నిరుత్సాహం**



అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్, సిపిఐ నాయకులు



ఉరవకొండలో బాణా సంచాలు పేలుస్తున్న కాంగ్రెస్ అభిమానులు

**అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో**

తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చి కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఏర్పడే విధంగా ఫలితాలు రావడంతో ఇక్కడ భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్, సిపిఐ వర్గీలు బాణా సంచాలు పేల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదే సమయంలో టీడీపీలో ఉండి కాంగ్రెస్‌లో పిసిసి అధ్యక్షునిగా వ్యవహరించిన రేవంత్‌రెడ్డి తెలంగాణకు సీఎం అవుతుండటం పట్ల టిడిపి నాయకులు, ఆ పార్టీ కార్యకర్తల్లో బయటికి చెప్పక పోయిన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో అధికార వైసీపీ నాయకులకు ఈ ఫలితాలు మింగుడు పడటం లేదు. బిఆర్ఎస్‌తో వైసీపీ నేతలకు సత్సంబంధాలు ఎక్కువగా ఉన్నాయనే కారణంతో ఈ ఎన్నికల ఫలితాలపై వైసీపీ నేతలు కూడా ఎక్కువ ఆనందానికి గురి కావడం లేదు. ఈ ఫలితాలు తమకు అసంతృప్తి అన్న రీతిలో ఉన్నారు. అదే సమయంలో జనసేన క్యాడర్ కూడా తీవ్ర నురుత్సాహానికి గురవుతున్నారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేసిన 8 స్థానాల్లో 7 స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కక పోవడం, అన్ని స్థానాల్లో ఓడిపోవడం జనసేన క్యాడర్‌ను నిరుత్సాహానికి గురి చేస్తోంది. టిడిపి-జనసేన పొత్తుతో కోస్తా జిల్లాల్లో లాభ పడవచ్చని ఆ రెండు పార్టీలు భావిస్తూ వచ్చినా తెలంగాణ ఎన్నికల్లో జనసేన, బిజెపికి ఎక్కువ ఓట్లు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. జనసేనకు డిపాజిట్లు దక్కకపోవడం పట్ల వైసీపీ క్యాడర్‌లో ఆనందం వ్యక్తం అవుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని 119 స్థానాల్లో కాంగ్రెస్‌కు 64, బిఆర్ఎస్‌కు 38, బిజెపికి 8, ఎంఐఎంకు7, ఇతరులు 1 స్థానంలో గెలుపొందారు. ఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో ఒక్క తెలంగాణలో మాత్రమే బిజెపి చతికిల పడింది. కాంగ్రెస్ చేతిలో ఉన్న రాజస్థాన్, చత్తీష్‌ఘడ్ చేతిలో బిజెపి విజయదుందుబి మోగించింది. తమ చేతిలో ఉన్న మధ్య ప్రదేశ్‌ని తిరిగి బిజెపి నిలుపుకుంది. ఉత్తరాదిన కాంగ్రెస్ దెబ్బతిన్న దక్షిణాధి తెలంగాణలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలను సాధించుకోవడం కాంగ్రెస్‌కు బూస్ట్ ఇచ్చినట్లైంది. తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్‌కు ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది చర్చనీయాంశంగా మారింది. ఇటీవల అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం స్థానం నుంచి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి పోటీ చేయాలని సమావేశంలో తీర్మాణం చేస్తూ పార్టీ కేంద్ర నాయకులకు పంపడం కూడా ఇక్కడ వ్యవహరించ దగ్గ విషయం. రాబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూడా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుంటుందా లేదా అని ఇప్పుడు చెప్పలేం. ఏది ఏమైనా తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం నేతల్లో ఆనందాన్ని ఇస్తున్నాయి.

# మిర్చి రైతులను ఆదుకోవాలి

**- కాలవ డిమాండ్**



రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**బొమ్మనహాళ్, డిసెంబర్ 03 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో మిరప రైతులు పంటలను తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని గోవిందవాడ గ్రామంలో దెబ్బతిన్న మిర్చి పంటను టిడిపి నాయకులు, రైతులతో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. సాధారణ పంటల కంటే మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువ మర్చి పంటకు పెట్టుబడులు అవసరమన్నారు. పంట పూర్తిగా దెబ్బ తినడం వల్ల సగటు రైతు తీవ్రంగా నష్టపోయాడన్నారు. సర్మస్ అనే రైతు రెండెకరాలను గుత్తకు తీసుకుని పంట పెట్టి తీవ్రంగా నష్టపోయానని కాలవ తో ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో దెబ్బతిన్న పంటను వెంటనే అధికారులు రికార్డుల్లో నమోదు చేసి, పరిహారం అందించాలని కాల వ గుర్తు చేశారు. మరోసారి పంటలు పెట్టుకోవడానికి పెట్టుబడుల రూపంలో సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమని రైతులు తెలి పారు. గోవిందవాడ, కల్లుహోళ్ల, కల్లు దేవనహోళ్లి గ్రామాల్లో దాదాపు మూడు వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. దెబ్బతి న్న మిరప పంటను తక్షణమే అంచనా వేసి రైతులకు పరి హా రం అందించాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి, నియోజ కవర్గ రైతు అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, సోము, మాజీ జెడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, ఎస్‌జి వన్నూరుస్వామి, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, అప్పా రావ్, కొత్తపల్లి మహేంద్ర, శీనా, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# వైకాపా బస్సు యాత్రను విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి**



మాట్లాడుతున్న ఎంఎల్ఏ తిప్పేస్వామి

**గుడిబండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ఈ నెల 7వ తేదిన మడకశిర నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని మడకశిర ఎంఎల్ఏ తిప్పేస్వామి వైకాపా నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా గుడిబండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బస్సు యాత్రపై ఎంఎల్ఏ తిప్పేస్వామి ఆధ్వర య్యంలో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. మడకశిర నియోజక వర్గ ంలో ఈ నెల ఏడవ తేదిన సామాజిక బస్సు యాత్ర జరుగుతోందని ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని వైకాపా ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు హాజరవుతున్నారు. కావున నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్త లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మడకశిర నియోజకవర్గ పరిశీలకుడు పోకుల అశోక్ కు మార్, రొళ్ల జడ్పిటిసి అనంత రాజు, మండల అధ్యక్షులు ఎం జారేగౌడ్, జెసిఎస్ కన్వీనర్ శివ కుమార్, సింగిల్ విండో అధ్య క్షులు చంద్రశేఖర్, సర్పంచులు రంగస్వామి, కవితాఓబన్న, ఎం పిటిసిలు రాజు, రత్నమ్మ శివకు మార్, సుశీల నాయకులు, నాగరాజు గు ప్తా, రామచంద్ర తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బరిలో దిగేందుకు బలిజలు ఆసక్తి

**- అనంతపురం అర్బన్ స్థానంపై కన్ను**

**- కార్తీక వన భోజనాల పేరుతో నేతల కలయిక**

**- అనంతలో ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు**





కార్తీక వనభోజనాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న వివధ రాజకీయ పార్టీల బలిజ సామాజిక వర్గం నేతలు



**అనంతపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం అర్బస్థానం నుంచి వివిధ రాజకీయ పార్టీల తరపున ఎన్నికల బరిలో దిగాలని ఆయా పార్టీలోని బలిజ సామాజిక వర్గం నేతలు ఆసక్తి చూపుతున్నారు. ఆయా పార్టీలు టికెట్లు ఇస్తే ఎన్నికల బరిలో దిగి తమ సత్తా చాటాలని ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపి తరపున టికెట్లు ఆశించే బలిజ సామాజిక వర్గం నేతలు పలువురు ఉన్నారు. వారందరూ తాము టికెట్లు తెచ్చుకుంటే తమ గెలుపుకు అందరూ ఓట్లు వేయాలని ఐక్య రాగం వినిపిస్తున్నారు. ఇటీవల శ్రీనివాస్ నగర్‌లోని బాలాజీ కళ్యాణ మండపంలో బలిజ సామాజిక వర్గం నేతలు సమావేశంపై వచ్చే ఎన్నికల్లో బలిజలను గెలిపించుకోవాల్సిన బాధ్యతపై పలువురు ఐక్యతా రాగం వినిపించారు. అన్ని పార్టీల నుంచి ఆయా సామాజిక వర్గం నాయకులు, క్రియా శీలక కార్యకర్తలు హాజరయ్యారు. ఆదివారం రోజు కార్తిక వన మహోత్సవాన్ని అనంతపురం శివారులోని సోమలదొడ్డి వద్ద ఉన్న అశ్వర్థనారాయణస్వామి ఆలయం వద్ద రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులతోపాటు బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, అభిమానులు, ఉద్యోగులు హాజరయ్యారు. పేరుకు కార్తిక వన మహోత్సవం పేరుతో సమావేశమైన నాయకుల ఉత్సాహమంతా ఎన్నికలపైనే ఉంది. అనంతపురం నగరంలోనూ, సోమలదొడ్డి వద్ద ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలు అప్పుడే వచ్చాయన్న రీతిలో బలిజ సామాజిక వర్గ నేతలు పోటీపడి అనంతపురంలో ఫ్లెక్సీలు వే శారు. ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రధాన పార్టీల తరుపున కూడా టికెట్లు ఆశిస్తున్నారు. అనంతపురం అర్బన్‌స్థానం నుంచి టిడిపి తరపున అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్ మురళీధర్, టిడిపి లీగల్ సెల్ ముఖ్యులు అడ్వకేట్ ఆదెన్న, వైపీపీ తరపున అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, జనసేన తరుపున టిసి.వరుణ్, భవాని రవికుమార్, బిజెపి తరుపున లలిత్‌కుమార్ తదితరులు బలిజ సామాజిక వర్గం తరపున ఆ పార్టీల్లో టికెట్లు ఆశిస్తున్నారు. ప్రముఖ అడ్వకేట్ పద్మజ కూడా ఇటీవల అనంతపురం బార్ అసోషియేషన్ ఎన్నికల్లో పోటీ చేసి తృటిలో ఓడిపోయింది. పద్మజ కూడా ఏదో పార్టీ తరుపున వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బలిజ సామాజిక వర్గం నేతల ఆశలు ఏ మేరకు నెరవేరుతాయి, ఆయా పార్టీలు ఎవరికి టికెట్లు ఇస్తాయి, ఒకవేళ టికెట్లు ఇచ్చినా ఐక్యంగా ఓటు వేస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# అయ్యప్పస్వామి సేవా కమిటీకి గోనుగుంట్ల ఆర్థికసాయం



అయ్యప్ప భక్తులకు నగదు అందజేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ధర్మవరంలోని అయ్యప్ప స్వామి సేవా కమిటీ నిర్వహి స్తున్న నిత్యాన్నదాన కార్యక్ర మానికి ధర్మవరం మాజీ ఎం ఎల్ఏ గోనుగుంట్ల సూర్యనా రాయణ రూ.20వేలు ఆర్థిక సాయం చేశారు. ఆదివారం అనంతపురంలోని నితిన్‌సాయి కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో గోను గుంట్లను కలసిన అయ్యప్ప భక్తులకు ఈ నగదు అందజేశారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం చేయడం లో తాను ముం దుంటానని ఆయన తెలిపారు. పేదల ఆకలి తీర్చడం అంటే భగవంతుని సేవించడంతో సమానమని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మవ రంలోని గోనుగుంట్ల సూర్య నారాయణ వ్యక్తిగత కార్యాలయంలో కూడా నిత్యాన్నదానం చేస్తున్న విషయం తెలిసిందే. తనను కలిసేందుకు వచ్చిన ప్రజల కడుపునింపి ఆకలితీర్చి తృప్తిపరచి పంపడం ఆయనకు పరిపాటి.

# మిచౌంగ్ తుఫాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి



**- జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు**

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:**

మిచౌంగ్ తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. ముఖ్యంగా వాతావరణ శాఖ సూచన మేరకు బలమైన ఈదురుగాలులు, భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున నదులు, వంకలు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ సంఘటనలు ఎవైనా ఎదురైతే 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూం నెంబర్ 08885 292432 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## అభివృద్ధికి అంగవైకల్యం అడ్డుకాదు

## మహిళా సాధికారత చంద్రబాబుతోనే సాధ్యం..బండారు శ్రావణీశ్రీ

## అంగరంగవైభవంగా కార్తీక వనభోజనమహోత్సవ వేడుకలు

వివరాలు 4లో...

## సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దృశ్యం

**అమరాపురం,నవంబర్ 3,ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో ఈ నెల 7వ తేదిన వైఎస్సార్‌సిపి ప్రజా ప్రతినిధులు,మంత్రులు పర్యటించే సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కోరారు.మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు స్థానిక ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులతో సమివేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మడకశిర నియోజకవర్గం పరిశీలకులు పోకుల అశోక్ కుమార్,రాష్ట్ర కుంచిటి ఒక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నళిని,జడ్పిటిసిలు అనంతరాజు,స్వారక్క నరసింహమూర్తి,ఎంపిటిసి ఈరన్న,వైస్ ఎంపిపి రంజిత్ కుమార్,జెసిఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమమునకు మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ అధ్యక్షతన,ముఖ్య నాయకులు మాట్లాడుతూ 7వ తేదిన మడకశిరలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద బస్సు యాత్ర సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.కావున మండలంలోని ప్రతి గ్రామ పంచియతీల నుండి అత్యధిక సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు.బస్సు యాత్ర యందు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,గుమ్మనూరు జయరాం,ఉషశ్రీ చరణ్,పామూరి నాగేశ్వర రావు,ఎంపిలు నందిగామ సురేష్,గోరంట్ల మాధవ్,తలారి రంగయ్య తదితరులతో పాటు ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ అధ్యక్షులు చిక్కన్న,జెకె నరసింహమూర్తి,డీలర్ల సంఘం అధ్యక్షులు శివకుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**లేపాక్షి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

అంగన్‌వాడి సమస్యలపై ఈ నెల 8వతేదీన తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం లేపాక్షిలోని ఏఐటియుసి అనుబంధసంఘం అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్‌జిహెచ్ ఫంక్షన్‌హాల్‌లో సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడిలకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని రాష్ట్రంలో అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, మినీవర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, వేతనములో సగం పెన్షన్ ఇవ్వాలని, వయోపరిమితి 50సంవత్సరాలు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని, పెండింగ్‌లో వున్న సెంటర్ అద్దెలు, 2017 టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్, సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు, సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్‌కుమార్, అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్ల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సంపూర్ణమ్మ, అంగన్‌వాడీలు దేవి, శామీరాబేగం, హెల్పర్లు భాగ్యమ్మ, రాజేశ్వరి, జయమ్మ, కవిత, యశోద, జయమ్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**లేపాక్షి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల మండల కేంద్రమైన లేపాక్షిలో మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రామాంజినేయులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని ప్రస్తుతం తెలంగాణంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. పార్టీ అభివృద్ధికి మండల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్వర్, స ద్రుల్లాఖాన్, గాయత్రి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అన్నదానానికి విరాళం



దాతలను అభినందిస్తున్న అన్నదాన కమిటీ సభ్యులు

**లేపాక్షి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షి శ్రీదుర్గా, వీరభద్రస్వామి ఆలయం ఆవరణలో ఉచిత అన్నదాన భవనంలో నిర్వహిస్తున్న అన్నదానానికి గలిబిపల్లికి చెందిన శ్రీరామప్ప జ్ఞాపకార్థం ఆయన కుమారులు శివశంకర్, విశ్వనాథ్‌లు 20 వేల రూపాయలను అన్నదాన కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ లేపాక్షిలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఈ ఆలయానికి సందర్శనార్థం వచ్చే పర్యాటకుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కమిటీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఉచిత అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందచేయాల్సిన అవసరం ఎంతైనా వుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ సంబరాలు



స్వీట్లు పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేస్తున్న నాయకులు

**అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సంపూర్ణ మెజార్టీ సాధించడంతో అగళి మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చి, సంబరాలు చేసుకున్నారు. స్వీట్లను పంపిణీ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా, ఇరిగేపల్లి బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విజయం ఎధించడంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడంతోపాటు టపాసులను పేల్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లోకేష్, మాజీ సర్పంచు రాజు, త్యాగరాజు, లక్ష్మికాంతమ్మ, డైయిరీ గోవిందప్ప, నరసింహప్ప, నర్సప్ప, చిక్కప్పయ్య, జికావుల్లా, సన్నప్ప, లేత రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**- మడకశిర ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి**



కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి

**గుడిబండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి అన్నారు. ఈసందర్భంగా ఆయన గుడిబండ మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో తేదేపా, జనసేన నాయకులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ ప థకాలను ్రవేశ పెట్టారని ఈ పథకాలను ప్రతి ఇంటికి ప్రతి మహిళలకు చేరవేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అలాగే ఈ భవిష్యత్తు గ్యారెంటీ కార్డులను తెలుగుదేశ ంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా వీరశైవ సంఘం అధ్యక్షులు దుర్గేష్, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ లక్ష్మినరసప్ప, నియోజకవర్గం డాక్టర్ అధ్యక్షులు కృష్ణమూర్తి, నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవికుమార్, నాగేంద్రప్ప, మండల మైనార్టీ అధ్యక్షుడు షబ్బీర్, యూనిట్ ఇన్‌చార్జ్ మంజునాథ్, రాదాకృష్ణ తదితర తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణాలో విజయం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**గుడిబండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తెలంగాణాలో కాంగ్రెస్ విజయం పట్ల గుడిబండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మందలపల్లి బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో దుమానప్ప, కరియప్ప, రాజన్న, ఈశ్వర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో కెనరా బ్యాంక్ మేనేజర్



కంటి రోగులకు కళ్లజోడును అందిస్తున్న మణికుమార్‌రెడ్డి

**గుడిబండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని మండలపల్లి కెనరా బ్యాంకు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మణికుమార్‌రెడ్డి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మండల ప్రజలకు వరంగా మారాయి. ఆయన మండల ప్రజల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు కెనరా బ్యాంకు ద్వారా పాడి రైతులకు విరివిగా రుణాలు అందించి వారి అభ్యున్నతికి చేసిన కృషి ఎనలేనిదని ప్రజలు కొనియాడుతున్నారు. అలాగే ప ఆఠశాల విద్యార్థులను చైర్మన్ వంతులను చేయడం, మండలంలోని కంటి సమస్యలు ఉన్న ప్రజలకు బెంగుళూరు శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో కంటి ఆపరేషన్లు నిర్వహించి అవసరమైన మందులు కళ్ల జోళ్లు పంపిణీ చేస్తూ నిస్సహాయ స్థితిలో ఉన్న రోగులకు ఆసరాగా నిలుస్తూ తనదైన శైలిలో సామాన్యులకు అందిస్తున్న సేవలను మండల ప్రజలు కొనియాడుతున్నారు.

## బిజెపి విజయోత్సవ ర్యాలీ

**రొద్దం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

రాజస్థాన్ మధ్య ప్రదేశ్ చత్తీష్‌ఘడ్ మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయగీతం సందర్భంగా రొద్దం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. సందర్భంగా వద్ద మండల అధ్యక్షుడు నీరుగంటి వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ రోజు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టినటువంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అస్యతన శుభ సందర్భంగా ఉత్తర ఈ యొక్క మూడు రాష్ట్రాల ప్రజలు ఉచితాలకు దాసోహం కాకుండా భారతీయ జనతా పార్టీకి పట్టణం కట్టడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్దం బిజెపి మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు రవిశంకర్ రమాదేవి, మనోహర్, తిప్పేస్వామి, రవి, ఆదినారాయణ, ప్రకాష్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పందన కార్యక్రమం రద్దు

**పుట్టపర్తి, డిసెంబర్ 03, ప్రభాతవార్త**

ఈ నెల 4వ తేది సోమవారం రోజు జరగవలసిన స్పందన కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఈ విషయాన్ని గమనించిప్రజలు వ్యయ ప్రయాసాలకోర్చి పుట్టపర్తి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కార్తీకమాసం బలిజల వనభోజన మహోత్సవం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



పెద్దసంఖ్యలో హాజరైన బలిజ కులస్తులు

గుత్తి పట్టణంలో ఆదివారం బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో కార్తీక మాసం పురస్కరించుకుని వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బలిజలు భారీ ర్యాలీ నిర్వహించి శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 3 కిలోమీటర్ల మేర బైకు ర్యాలీ చేశారు. జకినీమాత ఆలయం ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం వక్తలు మాట్లాడుతూ సంఘంలో పేదరికంలో వున్న బలిజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంఘటితం కవాల్సిన అవశ్యకత వుందన్నారు. అదేవిధంగా జనాభా ప్రాతిపదికన మేరకు రాజకీయంగా వృద్ధి చెందేందుకు విభేదాలు విడనాడి ఒకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత వుందన్నారు. అనంతరం సామూహిక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంటా నరహరిరాయల్, బండి సత్య, వాసగిరి మణికంఠ, పులికొండరాయల్, సురేష్‌రాయల్, శ్రీకరం గోవిందు, ఆముదాల గిరిధర్, నాగయ్య, పగడాల శ్రీనివాసులు, కప్పట్రాళ్ల సురేష్, హరి, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పొరపాట్లు గమనించండి



ఓటరు లిస్టును పరిశీలిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా ప్రజల్లో చైతన్యం కలిగించాలని టిడిపి నాయకులు శివంపల్లి హరినాథ్, రవీంద్రారెడ్డిలు అన్నారు. ఆదివారం 22వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఓటరు లిస్టుతో తమ గ్రామానికి చెందిన వారు ఓటరు లిస్టులో ఉన్నారో లేదోనని గమనించాలని కోరుతూ ఇళ్లు ఇళ్లు తిరిగారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన వారికి నూతనంగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్య కర్తలు, పరిటాల శ్రీరామ్ అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు

**- తాడిమర్రిలో కాంగ్రెస్ నాయకుల ఆనందం**

**తాడిమర్రి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



టపాసులను కాల్చుతున్న దృశ్యం

తెలంగాణలో ఊహించని రీతిలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కన్వీనర్ కడ్డీల కాటమయ్య, వెంకటరెడ్డి తదితరులు కార్యకర్తతో కలిసి తాడిమర్రిలో గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామంలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టి గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేసిన రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి, రేవంత్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటి



ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతున్న తెదేపా నాయకులు

**రాయదుర్గం రూరల్, డిసెంబర్ 03 ప్రభాతవార్త**

పట్టణంలోని 28వ వార్డులో జిల్లా తెలుగుదేశం పార్టీ బిసిసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొరాళ్ల ధనార్జున ఆధ్వర్యంలో బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటి అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేనేత కార్మికులకు, గార్మెంట్ పరిశ్రమకు నిరంతరం విద్యుత్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిపెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు క్షుణంగా వివరించారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. అనంతరం బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నాయకుల ఎర్రిస్వామి, బిసి నాయకులు కాంప్లె రాజశేఖర్, గోవర్ధన్, మహేష్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విజయంపై కాంగ్రెస్ నాయకుల్లో సంబరాలు

**కనగానపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాప్తాడు నియోకవర్గ సమన్వవ కమిటీ సభ్యులు బిల్లే ముత్యాలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం బాణసంచా పేల్చి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బిల్లే ముత్యాలు మాట్లాడుతూ.. తెలంగాణ ఫలితాలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పునరావృతం అవుతాయని అలాగే కేంద్రంలో కూడా రాహుల్ గాంధీ నాయకత్వంలో రాహుల్ గాంధీ ప్రదానమంత్రి అయి దేశ వ్యాప్తంగా ఈ ఆరు పథకాలు అమలు చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బిల్లే ముత్యాలు

## మోడీ నీతి, నిజాయితీ పాలనకు నిదర్శనమే ఈ విజయం

**- 3 రాష్ట్రాల్లో బిజెపి విజయం పై జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ హర్షం**



మిఠాయిలు తినిపించుకుంటున్న బిజెపి నాయకులు

**పెనుకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మోడీ నీతి నిజాయితీ పాలనకు నిదర్శనమే ఈ విజయం అని శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జియం శేఖర్ ప్రకటనలో తెలిపారు. ఆదివారం 4 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బిజెపికి 3 రాష్ట్రాల్లో విజయం సాధించిన నేపథ్యంలో ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ స్వచ్ఛమైన ప్రజా రంజక పాలనకు నిదర్శనమన్నారు. 2024లో బిజెపి నరేంద్రమోదీ నాయకత్వంలో 350పై చిలుకు స్థానాలతో ఘన విజయం సాధజంచి మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఘన విజయం అందించిన ఆ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలన్నారు. ఆ తెలంగాణాలో బిజెపి ఓటు శాతం గణనీయంగా పెరగడం త్వరలో మన రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో కూడా మరింత పుంజుకొని ప్రత్నామ్నాయ పార్టీగా ఎదిగేందుకు దోహద పడుతుందన్నారు.

**సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు :**

రాజస్థాన్ చత్తీస్‌ఘడ్ మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో పెనుకొండ పట్టణంలో ఆ పార్టీ శ్రేణు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికి ఒకరు మిఠాయిలను తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎనుముల రామకృష్ణ, జిల్లా నాయకులు అంగడి రామాంజినేయులు, అసెంబ్లీ కో కన్వీనర్ ఎం.రవి, బండారు నాగప్ప, హనుమంతు యాదవ్, సూర్యనారాయణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



విలేకర్లతో మాట్లాడుతున్న డిఎస్పీ నరసింగప్ప

**బెలుగుప్ప, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డిఎస్పీ నరసింగప్ప ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను క్రైం రేట్‌ను ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. ప్రతి సంవత్సరం వార్షిక తనిఖీలు చేపడుతామని తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. మండలంలో ఎలాంటి అసాంఘీక కార్యకలాపలాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు వివిధ సమస్యలపై వస్తే వారి సమస్యలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని వారికి తగిన న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. నర్సాపురం, కాలవ పల్లి, గుండ్లపల్లి గ్రామాల్లో ప్రమాదాలకు సంబంధించిన కేసులను పరిశీలించి, ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కర్ణాటక మద్యంను అమ్ముతున్న వారిపై నిఘా ఉంచాలని ఎస్ఐ రామకృష్ణకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎఎస్ఐ రామదాసు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాధికార యాత్ర పనుల పరిశీలన



యాత్ర పనుల గురించి నాయకులతో చర్చిస్తున్న కాపు తనయుడు

**గుమ్మఘట్ట, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

నేడు జరగబోయే సామాజిక బస్సు యాత్ర పనులను ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు వైఎస్ఆర్‌సిపి యువనాయకుడు కాపు ప్రవీణ్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ డిష్ గోవింద్, పెద్ద వన్నూరప్పలు పరిశీలించారు. ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

**రాయదుర్గం, డిసెంబర్ 03 ప్రభాతవార్త:**



మృతి చెందిన రేష్మి

పట్టణంలోని కోతిగుట్ట ఏరియాలో నివాసం ఉంటున్న సుకుమార్ భార్య రేష్మి(30) అనే మహిళ ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మృతురాలు రేష్మి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని బలవన్మరణం చెందిందన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

**కుందుర్పి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

కుందుర్పి మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించడానికి స్థల దాతలు బి.పాతన్న వారి కుటుంబ సభ్యులు మంజునాథ్ స్కూల్ దగ్గర స్థలాన్ని ఇవ్వడం జరిగింది. దాతలు అందరూ ఆయురారోగ్య అష్టఐశ్వర్య వంతులుగా ఉండాలని అయ్యప్పలు అందరూ కోరుతున్నారు. అయ్యప్పస్వాములు అందరూ చన్నీటి స్నానం చేసి భక్తి సిద్దితో ఈ రోజు దేవాలయం నిర్మించుకు పిల్లర్ గుంతలు భూమి పూజ నిర్వహించారు. కావున మరికొందరు దాతలు అయ్యప్పస్వామి ఆలయ నిరార్మణానికి విరాలాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు.

## అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం

**ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

పట్టణంలోని రాజమ్మ ప్రేమ్ బంధన్ అనాథ పిల్లల ఆశ్రమంలోని అనాథ పిల్లలకు పట్టణానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ దంపతులు ఆదివారం అన్నదానం నిర్వహించారు. తమ పిల్లలతోపాటు మధ్యాన్నం ఆశ్రమానికి వెళ్లిన పెద్దకోట్ల రాజేష్ దంపతులు అనాథ పిల్లలతో సరదాగా గడిపి వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు ఫాస్టర్ సురేష్ పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

03ATP03_03ATP03.qxd 03-12-2023 PM 10:59 Page 1



# 2వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు

నంబులపూలకుంట, డిసెంబర్ 3, ప్రభాతవార్త:
కదిరి - రాయచోటి రహదారిని వెంటనే వేయాలంటూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో కదిరి పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం ఎదుట 2వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కదిరి డివిజన్ ఇన్‌చార్జ్ యాదళ్ళ రాజేష్, ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు నరసింహాలు మాట్లాడుతూ కదిరి - రాయచోటీ రహదారిని వెంటనే వేయాలంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టి రెండు రోజులు గడుస్తున్నా ఇంత వరకు ఏ అధికారి వచ్చి సమస్య విన్నపాపాన పోలేదన్నారు. కదిరి నుండి నంబులపూలకుంట వెళ్ళాలంటే ప్రజలు నరకం చూస్తున్నారని, ప్రణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తోందని, ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆ రోడ్డులో వెళ్తే ఏ వాహనం ఎక్కడ ఆగిపోతుందో తెలియదని, ఆర్‌టిసి బస్సులో ప్రయాణించే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నా రనీ, ఏదైనా అత్యవసరంగా కదిరికి రావాలంటే రాలేని పరి స్థితులు ఉన్నాయనీ, కల్వ ర్టుల కోసం తీసిన గుంతలు పెద్దవిగా అయి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అధికారుల, ప్రజాప్రతి నిధుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్ళినా ఇంతవరకు సమా దానం లేదని, అందుకే రిలే నిరాహార దీక్షలుచేపట్టి ఆమరణ నిరాహారదీక్షకు సిద్దమయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో మధు, అంజి, సోము, చందు, భరత్, వినోద్, అంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువులో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు


కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుం టున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నల్లచెరువు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:
తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రం మండల కన్వీనర్ ఎంఆర్ అంజినప్ప ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి, కేక్ కట్ చైసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ అంజినప్ప మాట్లాడుతూ పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో విజయం సాధించిందని, మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరుచుకొని పార్టీని గెలిపించుకోవాలని, పార్టీ ప్రత్యేక హోదా కల్పిస్తుందని, మేనిఫెస్టో కూడా భారీగా రైతులకు రుణమా ఫీలు, భార్యా భర్తలకు ఫింఛన్ , ఉపాధి పనులు రైతులకు అనుసందానం చేస్తుందని, మూడు లక్షల రుణమాఫీ కూడా మన ఆంధ్రప్ర దేశ్‌కు చేర్చడం జరుగుతుందని, గ్రామ ప్రజలు అందరూ ఇది గమనించి కా ంగ్రెస్ పార్టీని గెలిపించుకొని రైతుల కష్టాలను తీర్చుకోవాలని, ప్రత్యే క హోదా తొలి సంతకం, రైతు లకు సంబంధించిన తొలి సం తకం పెడతారని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు ముస్తఫా, భయ్యారెడ్డి, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో కాంగ్రెస్ విజయం - మండలంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తనకల్లు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:
తెలుగు రాష్ట్రమైన తెలంగా ణాలో నిర్వహించి అసెంబ్లీ ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ విజ యం సాధించిన సందర్భం గా ఆదివా రం మండల పరిది ోని కొక్కంటి క్రాస్‌లో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణా సంచా పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, దొరల పరిపాలన నుండి విముక్తి చెంది ఈ రోజు ప్రజల పార్టీగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిచడంతో తనకల్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు సంబరాలు చేసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మరియు కదిరి నియోజకవర్గ సమన్వ యకర్త తోపు పారేషు, యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్‌కు మార్, ఎస్సి సెల్ మండల కన్వీనర్ నరసిం హులు, రమణప్ప, భూషణ, సుధా కర్,తదితరులు పాల్గొన్నారు.

# కొండకమర్లలో హస్తం పార్టీ సంబరాలు


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 3, ప్రభాతవార్త : తెలంగాణ అసెంబ్లీ ఎని ్నకల్లో కాంగ్రెస్ పార్టీ 64 శాసనసభ స్థానాల్లో గెలు పొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఓడీచెరు వు మండలం కొండకమ ర్లలో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల కన్వీనర్ రామాంజినేయులు, సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బా షల ఆధ్వర్యంలో ఆదివారం కొండకమర్లలో బణా సంచాపేల్చి కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభివృద్ధిని విస్మరించిందని అందుకే తెలంగాణా ప్రజలు కాంగ్రెస్‌ను నిమ్మి తీర్పునిచ్చా రన్నారు. తెలంగాణ ప్రజల అకాంక్షను కాంగ్రెస్ పారీ ్ట తప్పకుండా నెరవేర్చు తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మల్లాలమ్మ దేవి ఆలయానికి పిఎం లక్ష్మీప్రసాద్ విరాళం


విరాళం అందజేస్తున్న డా.పిఎం లక్ష్మీ ప్రసాద్

అనంతపురం అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త
బద్వేల్ పట్టణ వాస్తవ్యులు మేదరి కులస్తులు శ్రీశ్రీశ్రీ మల్లా లమ్మ దేవి దేవాలయ నిర్మాణము చేపట్టిన సందర్భంగా విరాళాల కొరకై అనంతపురం పట్టణము నకు విచ్చేసిన సందర్భంగా వారికి టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.ఎం .లక్ష్మిప్ర సాద్ 15,216 రూపా యలు విరాళం అందజేశారు.
ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మేదరి సంఘం మాజీ అధ్యక్షులు టిడిపి డాక్టర్ సెల్ స్టేట్ సెక్రెటరీ, డైరెక్టర్ ఆఫ్ ప్రైమరీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎఐడిఎన్‌టిడిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి డా. పిఎం.లక్ష్మిప్రసాద్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు లలిత కళాపరిషత్‌లో సంగీత విభావరి

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త
ఘంటసాల 101వ జయంతి సందర్భంగా లలిత కళాపరిషత్ ప్రాంగణంలో సోమవారం సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు లలిత కళాపరిషత్ కార్యదర్శి గాజుల పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ కార ్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రాంతీయ నిఘా అమలు అధికారి మునిరామయ్యలు హాజరవుతారన్నారు. ఈ కార్య క్రమానికి ఘంటసాల అభిమానులు, సంగీత కళాకారులు, అభిమానులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రశాంతం


పరీక్ష సెంటర్‌ను తనిఖీ చేస్తున్న డీఈఓ వి.నాగరాజు


పరిశీలిస్తున్న ఏసి గోవిందనాయక్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త
ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 13 సెంటర్లలో ఉదయం 10 గంటల నుంచి 1 గట వరకు జరిగిన పరీక్షకు మొత్తం 2886 మంది విద్యార్థులకుగాను, 2787 మంది విద్యార్థులు హాజరయ్యారని, గిలిన 99 మంది గైర్హాజరయ్యారని, డిఇఒ వి.నాగరాజు, ఏసి.గోవిందునాయక్ తెలిపారు. డీఈఓ అనంతపురంలో 5 సెంటర్లు, ఏసి రెండు సెంటర్లు చూశారు.

# తాడిపత్రిలో బిజెపి నాయకుల సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త
భారతీయజనతాపార్టీ చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు ఆదివారం పట్టణంలోని యల్లనూరురోడ్డు సర్కిల్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో బిజెపి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ముందు ముందు పార్లమెంట్ ఎన్నికలకు ఇది శుభసూచకంగా భావించవచ్చన్నారు. ప్రధాని నరేంద్రమోడి దేశ అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మన దేశాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. తెలంగాణలో కూడా బిజెపి పార్టీకి గతంలో కంటే ఇప్పుడు ఓటు శాతం పెరిగిందని ఆయన తెలియచేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గం కన్వీనర్ రంగనాథరెడ్డి, పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ రామాంజినేయులు, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్‌యాదవ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రెడ్డి, ఎస్‌సి మోరాచ జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, కార్య వర్గసభ్యులు సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల కంబగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, పట్టణ ఉపాధ్యక్షులు పొట్టే నాగరాజు, సాయినాథ్, పట్టణ కార్యదర్శి పెద్దిరాజు, ఎస్‌టి మోర్చా పట్టణఅ ధ్యక్షులు ఆవుల సురేష్, ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివసంజీవ, జిల్లా యువమోర్చా జింకా మహేష్, తాడిపత్రి పట్టణ, రూరల్ ఒబిసి మోర్చా అధ్యక్షులు నాగరాజు, సుబ్బరాయుడు, యువమోర్చా పట్టణాధ ్యక్షులు ఈశ్వరరాజు, నాగేంద్ర, నారాయణరెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వరరావు, రామాంజినేయులు, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జె.సి ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు - కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున


మాట్లాడుతున్న కౌన్సిలర్ మల్లికార్జున

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త
జె.సి ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున వైసిపి నాయకులు కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డిపై ధ్వజ మెత్తారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుందన్నారు.
ఎమ్మెల్యే పెద్దారెడ్డి మా మున్సి పల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిని అసభ్యపదజాలంతో మాట్లాడినప్పుడు అక్కడే వున్న నీవు ఏ పాత్ర పోషిస్తున్నావని మురళీప్రసాద్‌రెడ్డిని ప్రశ్నిం చారు. సజ్జ లదిన్నె భూముల గురించి మాట్లాడుతున్నావ్ ముఖ్యంగా నీకు బాగా తెలుసు రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీకి లేని విధంగా దాదాపు 270 ఎకరాలపైనే భూ ములను మున్సిపాలిటీకి ఆస్తులు కల్పించింది జె.సి ప్రభాక ర్‌రెడ్డి అన్నా రు. అప్పట్లో మున్సిపల్ అభివృద్ధి కోసం భూములు ఇవ్వమని రైతులకు సూచి ంచింది జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 5 ఎకరాలకు మించి భూములు ఇచ్చిన వారికి ప్రతి సహాయంగా తిరిగి భూమిని ఇచ్చే ప్రయత్నం చేశారన్నారు. దానికి కోర్టు కేసు అంటున్నారు ఒకవేళ చైర్మన్ సొమ్ము చేసు కోవాలను కుంటే నేరుగా ఆయన పేరు మీద చేపించుకునేవారని ఇలా డొంక తిరుగుళ్లు పెట్టుకునే వారు కాదన్నారు. తప్పు చేస్తే నిజాతీయగా ఒప్పుకుంటా మని, అంతెందుకు మొన్న జిల్లా కల ెక్టర్ వచ్చి ప్రారంభించిన జగనన్న కాల నీ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముందు చూ పుతో మున్సిపాలిటీ కోసం సమకూ ర్చిన భూమిలోనే నేడు మీరు జగన న్న గృహాలుగా పిల్చుకుంటున్నారని, చైర్మ న్ దోచుకున్నారు దాచుకున్నా రని నీవేదో కోర్టుకు వెళ్లావని అంటు న్నావు నువ్వు కోర్టుకు వెళ్లింది నిజమే కానీ అది ఈ భూముల కోసం కాదన్నారు. నీ భవిష్యత్తు కోసం నువ్వు వెళ్లావని అం దులో స్వార్థం కూడా వుందన్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి నియో జకవర్గం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులోనే వుంటారని ఆయ నకు మం చి చేసే గుణం వుందన్నారు. మరొకమారు జె.సి ప్రభాక ర్‌రెడ్డిపై అసభ్య పదజాలంతో మాట్లాడితే మేము మాట్లాడతామని ఆయన కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.

# బిజెపి నాయకుల సంబరాలు


మిఠాయిలు తినిపించుకుంటున్న బిజెపి నాయకులు

పుట్లూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త
దేశంలోని మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జరి గిన ఎన్నికల్లో భారతీయ జన తాపార్టీ ఘనవిజయం సాధిం చడంపట్ల మండల బిజెపి నాయ కులు ఆదివారం ఘనంగా సంబ రాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా బిజెపి శింగనమల ని యోజకవర్గం కో కన్వీనర్ శ్రీనివా సులరెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో భారతీయ జనతాపార్టీ ఎంతో పటిష్టమవుతోందన్నారు. తెలంగాణలో గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో 9 స్థానాల్లో విజయం సాధించి బలపడిందన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వచ్చి మోడి తిరిగి ప్రధానమంత్రి అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, ఎంవి సుబ్బయ్య, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి బి.రామాంజినేయరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు


ఆంజనేయస్వామికి పూజ లు నిర్వహించిన దృశ్యం

యాడికి, డిసెంబర్ 3 ప్రభాతవార్త
మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయ స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని సర్పంచు సంజీవరాయుడు, సుబ్బయ్య, భోగసముద్రంరెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి అభిషేకాలు, ఆకుపూ జలు, బిందెసేవ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. అంత కుము నుపు అర్చకులు గీతాపారాయణం భక్తులకు చదివి వినిపించారు. రాత్రి భజన బృందం చేత భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమావేశానికి తరలిరండి


రుద్రమనాయుడు

యాడికి, డిసెంబర్ 3 ప్రభాతవార్త
యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం 9 గంటలకు తాడిపత్రి పట్టణంలో తేదేపా నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యకర్తల సమావేశానికి మండల తేదేపా నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవం తం చేయాలని మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పద్మవాణి హైస్కూల్‌లో ఖురాన్ సూరాల క్వార్టర్ ఫైనల్ పోటీలు



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త
పట్టణంలోని విజయ నగర్‌కా లనీలోని పద్మవాణి హై స్కూ ల్‌లో ఆదివారం యునైటెడ్ ఫో రం ఖురానిక్ స్టడీస్ వారి ఆధ్వ ర్యంలో పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ సూరాల క్వార్టర్ ఫైనల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మవాణి హైస్కూ ల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా రాష్ట్ర జమాతియా ఇస్లామ్ స్టేట్ సెక్రటరీ ఎస్.యాసిర్‌అహ్మద్, తాడిపత్రి పట్టణ సర్కార్ ఖాజి, ఎస్.హాయాద్‌బాషఖాద్రి, దూదేకుల సంఘం గౌరవాధ్యక్షులు నబీరసూల్ హాజరయ్యారు. ఇందులో 3-4 సంవత్సరాల విద్యార్థులను ఎ- గ్రూప్‌గాను, 5,6,7 సంవత్సరాల వయసు వారిని బి- గ్రూప్‌గా, 10 సంవత్సరాల వారిని సి-గ్రూప్‌గా, 11, 12 సంవత్సరాల వారిని డి-గ్రూప్‌గా విభజించి పోటీలను నిర్వహించారు. ఇందులో 126 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మౌలానా అబ్దుల్లా, మౌలానా జహీర్‌సాహెబ్, హబీబ్‌సాహెబ్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థుల సూరాలను ఆలకించి విజేతలను ప్రకటించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను జి.నాగపీరయ్య, ముఖ్యఅతిథులుగా హాజరైన వారి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పద్మవాణి హైస్కూల్ హెడ్‌మాస్టర్ మహబూబ్‌బాష, ఇన్‌చార్జ్ ఎస్ఎస్ రాజు, ఉర్దూ టీచర్లు సల్మా, ఫరీదా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. హాజరైన వారికి జి.నాగపీరయ్య అల్పాహారాన్ని, బాబా జ్యువెలర్స్ వారు బిస్కెట్, టి ఏర్పాటు చేశారు.

# దేశమంతా మోదీ నాయకత్వాన్ని కోరుకుంటోంది - బిజెపి నేత కనంపల్లి చిరంజీవిరెడ్డి


బిజెపి నేతలతో మిఠాయిలు తినిపిస్తున్న కనంపల్లి చిరంజీవిరెడ్డి

అనంతపురంసిటీ, డిసెంబర్ 3 ప్రభాతవార్త
భారత దేశమంతా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయక త్వాన్ని, బిజెపి పరిపాలనను కోరుకుంటోందని అనంతపురం పార్లమెంట్ బిజెపి కన్వీనర్ కనం పల్లి చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. దేశంలోని ఐదు రాష్ట్రాలకు జరిగి న ఎన్నికల ఆదివారం నిర్వహి ంచిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్‌లో బిజెపి మూడు రాష్ట్రాల్లో విజయ కేతనం ఎగురవేయడం పట్ల బిజెపినేత కనంపల్లి చిరంజీవి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశమంతా మోదీ నాయకత్వాన్ని కోరుకుంటోందని అందుకు నిదర్శనంగానే పార్లమెంట్ ఎన్నికల ముంగిట జరిగిన ఎన్నికల్లో కీలకమైన మూడు రాష్ట్రాల్లో బిజెపికి ప్రజలు స్పష్టమైన మెజార్టీని అందించారన్నారు. కేంద్రంలో మరోమారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడు తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన బిజె పి నేత లకు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్ర మంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

